# మత సామరస్యానికి ప్రత్యేక ఇఫ్తార్

## సిపిఐ పార్టీ మండల కమిటీ

## మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి



చెంచుపల్లి , ఎన్ 45 న్యూస్ ,మండల పరిధిలోని రాంనగర్ మసీదు నందు సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుండి చుంచుపల్లి మండలంలో అన్ని పండుగలను కులమతాలకతీతంగా జరుపుకుంటున్నామని ఆయన అంటూ , మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగం మాధవరావు , మాజీ వార్డ్ మెంబర్ కిట్టు , యాలాద్రి , వేణు , యాసిన్ , హజరత్ , ఖాజా , పద్దు , ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## బయ్యారంలో సూపర్ లగ్జరీ బస్సులు ఆపండి.


## -మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన బయ్యారం జర్నలిస్టులు.



బయ్యారం, ఎన్ 45 న్యూస్ గోదావరి ఖని నుంచి భద్రాచలం వెళ్లే సూపర్ లగ్జరీ బస్సులను బయ్యారం మండల కేంద్రం లో ఆపాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన బయ్యారం మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు చిక్కుల శ్రీనివాస్, గొట్టిముక్కల చంద్ర శేఖర్ భద్రాచలానికి చెందిన జర్నలిస్ట్ సవీన్. అనంతరం బయ్యారంలో సూపర్ లగ్జరీ బస్ ఆపాలని ఆర్ టి సి ఎండి సజ్జనార్ కు ఆదేశాలు ఇచ్చిన

మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు.

## నిరుపేద కూలీలకు 100 రోజులు పని కల్పించే ఉపాధి హామీ ఉద్యోగులకు జీతాలు లేవు.






బయ్యారం,ఎన్ 45 న్యూస్మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద,మండలంలో వందల మందికి పని కల్పిస్తున్న సిబ్బందికి గత మూడు నెలల నుండి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.నిత్యం పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 100 రోజుల పనిని కల్పించే ఏపిఓ,ఈసిలు,టిఏలు, సిఓలు, ఎఫ్ఏ లకు తదితర సిబ్బందికి జనవరి మాసం నుండి నేటి వరకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ వేసవిలో పేద వర్గాలకు పని కల్పించి ఆ పనిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయవలసిన అధికారుల చేతిలో చిల్లి గవ్వ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సిబ్బంది తెలిపారు.జీతాలు లేకుండా ఉద్యోగం ఎట్లా చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని శాఖల్లో ఉద్యోగులవలే తమకు సకాలంలో జీతాలు చెల్లించాలని వేడుకుంటున్నారు.

# అభివృద్ధి పనులు చేద్దామంటే సొంత పార్టీ వారే పనులను అడ్డుకుంటున్నారు.

## -టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి.



బయ్యారం,ఎన్ 45 న్యూస్మండల కేంద్రంలోని కాకతీయ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ నిధుల నుంచి మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు గాను రెండు సిసి రోడ్ల నిర్మాణం కొరకు అవకాశం ఇచ్చి ఆదుకుంటానని మహబూబాబాద్ ఎంపీ మాట ఇచ్చారు.కార్యకర్తలకు సీసి రోడ్లకు సంబంధిత అధికారుల చేత ఎస్టిమేషన్ సిద్ధం చేసుకోమని పనులు మొదలు పెట్టె సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు నివేదిక తీసుకొన్నారని,ఎన్నికల కోడ్ నేపథ్యంలో పనులకు ఆటంకం కలిగిందని,కొంతమంది మండలంలోని కాంగ్రెస్ నాయకులమని చెప్పుకుంటూ తిరిగే సొంత పార్టీ నాయకులే కాకతీయ నగర్ కాలనీ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని,బయ్యారం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని  శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆరోపించారు.సొంత పార్టీ వారే తమపై కక్షగట్టి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి అభివృద్ధి పనులు కాకుండా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకొని కాలనీ వాసుల అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.కాకతీయ నగర్ సి సి రోడ్డు పనులు తొందరలోనే పూర్తి చేస్తామని,ఎవరు అధైర్య పడవద్దని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు

# ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా...

## కాంపల్లి ఉమామహేశ్వరరావు




ఇల్లందుఎన్ 45 న్యూస్: తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు 2025 26 సంవత్సరానికి గాను ఎన్నికలు హెూరాహెూరీగా జరిగినవి. ముఖ్యంగా బార్ అధ్యక్షుడు త్రీముఖ పోటీలో నెలకొంది. ఈ పోటీలో కాంపెల్లి ఉమామహేశ్వరరావు అధ్యక్షుడిగా , ప్రధాన కార్యదర్శిగా కీర్తి కార్తిక్, ఉపాధ్యక్షుడిగా ఎస్.కె ఎండి కాసిం, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ నవీన్ కుమార్, కోశాధికారిగా మూడు వినోద్ గెలుపొందినారు. గెలుపొందిన అభ్యర్థులకు వారికి గెలుపుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలుతెలిపారు కోర్టు ఆవరణలో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు, ఈ సందర్భంగా వారు బార్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులకు న్యాయవాదులు శుభాకాంక్షలుతెలిపారు . ఎన్నికలు అధికారులుగా సీనియర్ న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావుకేశవరావు, దంతాల ఆనంద్ వ్యవహరించినారు.